క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన సెర్ప్ ఉద్యోగులు

ఒంగోలు అర్బన్: కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్‌ను ప్రకాశం భవనంలో సోమవారం జిల్లా సెర్ప్ ఉద్యోగుల జేఏసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కొంతకాలంగా ఎదురు చూస్తున్న 23 శాతం పీఆర్‌సీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి జీవో నెంబర్ 64ను విడుదల చేసిన సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ రవికుమార్, జేఏసీ నాయకులు కలెక్టర్‌ను కలిశారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక స్పందన నిర్వహించి తమ సమస్యను ప్రభుత్వానికి తెలిపి పరిష్కారాని కృషి చేసినందుకు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దీనిలో సెర్ప్ జేఏసీ నాయకులు నరేంద్ర, గోపీనాథ్, నారాయణ, కోటేశ్వరరావు, కృపారావు, సుబ్బారావు, సుధాకర్, రామకృష్ణ, మోహన్, రామారావు, జయభారతి ఉన్నారు.

దేశ ఐక్యత కోసం కృషి చేద్దాం..



మొక్కలు నాటుతున్న ఎంపీపీ అంజమ్మ

నాగులుప్పలపాడు: దేశ ప్రజల ఐక్యత, ప్రగతిశీల కోసం మనందరం కృషి చేయాలని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. వసుధకు వందనం కార్యక్రమంలో భాగంగా నేలతల్లికి నమస్కారం-వీరులకు వందనం ఒమ్మెవరం, నాగులుప్పలపాడు, చవటపాలెం, కనపర్తి గ్రామాల్లో జరిగింది. రిటైర్డు జవాన్ తాళ్లూరి బాలయ్య, కనపర్తి గ్రామంలో జవాన్ సూరిబోయిన రవి చంద్రారెడ్డిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పచ్చదనం పెంచాలన్న సంకల్పంతో మొక్కలు నాటారు. తిమ్మసముద్రంలో సర్పంచ్ సాల్మన్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ పిచ్చయ్య కార్యక్రమం నిర్వహించారు. లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, ఒబన్నపాలెం, చవటపాలెం గ్రామాల సర్పంచ్‌లు పోలినేని వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ వజన శ్రీనివాసరావు, పోలినేని కోటేశ్వరరావు, పిన్నింటి వెంకటేశ్వర్లు, గండు వెంకట్రావు, చెరుకూరి రమేష్, కొమ్మిలపాటి రామారావు, అల్లంనేని శ్రీరామమూర్తి, ఎంపీటీసీలు పాలపర్తి రత్తయ్య, పాద పవన్, గోపిరెడ్డి, కాట్రగడ్డ శ్రీనివాసరావు, చిన్నం సురేష్, ఘట్టమనేని అశోక్, ఏపీవో రవి, ఈసీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరించుకోవాలి



కొత్తపట్నం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నా భూమి–నా దేశం నేలమ్మ తల్లికి నమస్కారం–వీరులకు వందనం కార్యక్రమాన్ని ఈతముక్కల గ్రామం, మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఆర్‌జీఎస్ ఏపీవో రత్నజ్యోత్స్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ఎన్‌ఆర్‌జీఎస్ పీడీ శీనారెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి వేర్వేరు ప్రాంతాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీపీ మాట్లాడుతూ దేశ కోసం పోరాటం చేసిన పోరాట యోధులను స్మరించుకోవల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. వారు చేసిన త్యాగాలతో ఇప్పుడు స్వేచ్ఛగా బతుకుతున్నామని పేర్కొన్నారు. శీనారెడ్డి మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ కార్యక్రమంలో గత ఏడాది చెరువులు తవ్వించి నీటికి ప్రాధాన్యం ఇచ్చి ప్రతి ఇంటిపై జెండా ఎగువేసే కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. రవీంద్రరెడ్డి మాట్లాడారు. ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ అంజిరెడ్డి, పీడీ శీనారెడ్డి జాతీయ పతాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, ఈవోఆర్డీ బాలచెన్నయ్య పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికల్లో బూత్ ఏజెంట్లే కీలకం



చీమకుర్తి బీఎల్ఏల సమావేశంలో మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ, పక్కన ఎమ్మెల్యే టీజేఆర్

● శాసన సభ్యుడు టీజేఆర్ సుధాకర్‌బాబు

మద్దిపాడు: రాబోయే ఎన్నికల్లో బూత్ లెవల్ ఏజెంట్లే కీలకంగా వ్యవహరించనున్నారని సంతనూతలపాడు శాసన సభ్యుడు టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని మల్లవరంలో ఆయన ఇంటి వద్ద నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, బీఎల్ఏలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. గ్రామాల్లో ఇప్పటికే ఓటర్ లిస్టులు పంపిణీ చేశామని, ఆ లిస్టులో మరణించిన వారిని, రెండు చోట్ల పేర్లు నమోదైన ఓట్లను, స్థానికంగా నివాసం ఉండని వారిని గుర్తించాలని ఎమ్మెల్యే టీజేఆర్ సూచించారు. ఈ క్రమంలోనే ప్రవాస భారతీయులు ఎవరైనా ఉన్నారా అన్న అంశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగా ఓట్లు నమోదు చేసుకునే విధానం ఓటర్ల లిస్టులో పేర్ల తొలగించే విధానం ఫారం 6,7,8 ఉపయోగించే విధానం ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ నేర్చుకుని ఉండాలని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ తరపున అనుసరించాల్సిన వ్యూహాలను ఆయన బూత్ లెవల్ ఏజెంట్లతో చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడి సారథ్యంలో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నేతృత్వంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆశీస్సులతో దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి సహకారంతో మళ్లీ సంతనూతలపాడు నియోజకవర్గంలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి నాయకుడు కృషి చేయాలని ఎమ్మెల్యే టీజేఆర్ కోరారు. వచ్చే ఎన్నికల్లో తాను మంచి మెజారిటీలో గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తొలుత సంతనూతలపాడు నియోజకవర్గ పరిశీలకుడు భవనం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందని స్పష్టమైపోయిందన్నారు. దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ మరోమారు వలంటీర్లను తూలనాడడాన్ని ఆయన తప్పుబట్టారు. దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు పూర్తిగా అర్థమైపోయిందని, పుంగనూరు ఘటనతో తేటతెల్లమైందన్నారు. చంద్రబాబు దత్తపుత్రుడు సీఎం ఐపోతానంటూ పగటి కలలు కంటున్నాడని విమర్శించారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారు బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, భారత పొగాకు బోర్డు సభ్యుడు మారెడ్డి సుబ్బారెడ్డి, మండల పార్టీ కన్వీనర్లు మండవ అప్పారావు, పోలవరపు శ్రీమన్నారాయణ, జెడ్పీటీసీ సభ్యులు తేళ్ల భాగ్యలక్ష్మి పుల్లారావు, డైరెక్టర్‌లు కొలకలూరి విజయ్‌కుమార్, పేరం చెన్నకేశవులు, సొసైటీల అధ్యక్షులు హనుమయ్య, గట్టినేని అయ్యన్న, సీనియర్ నాయకులు త్రినాథ్‌రెడ్డి, రెండు మండలాలకు చెందిన పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్‌లు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

బూచేపల్లి సుబ్బారెడ్డి ఆదర్శప్రాయుడు

అన్నదాత, సేవా నిరతి కలిగిన దివంగత బూచేపల్లి సుబ్బారెడ్డి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే టీజేఆర్ కొనియాడారు. ఆయన ఆశయాలను బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. సుబ్బారెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం నియోజకవర్గ పరిశీలకుడు భవనం శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే టీజేఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని, తద్వారా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు.

చీమకుర్తి: అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా చేర్పాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ బీఎల్ఏలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం చీమకుర్తిలోని బూచేపల్లి కల్యాణ మండపంలో చీమకుర్తి, సంతనూతలపాడు మండలాలకు చెందిన బీఎల్ఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ బీఎల్ఏలు సైనికుల్లా పనిచేయాలని, ఓటర్లను చేర్పించటంలో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడానికి పార్టీ నాయకులు, బీఎల్ఏలు శ్రద్ధ వహించలన్నారు. పార్టీ శ్రేణులు బీఎల్ఏలకు సహకరించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, నియోజకవర్గం పరిశీలకులుగా నియమితులైన భవనం శ్రీనివాసరెడ్డి ఓటర్లను చేర్పించటంలో చురుకుగా పనిచేయాలన్నారు. నాలుగు మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, పార్టీ మండలాల కన్వీనర్‌లు, సర్పంచ్‌లు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

ఘనంగా బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి



శివం ఫౌండేషన్‌కు రూ.3 లక్షలు అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివ



బూచేపల్లి సుబ్బారెడ్డి స్మారకం వద్ద నివాళి..

● శివం ఫౌండేషన్‌కు రూ.3 లక్షలు వితరణ

చీమకుర్తి: మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతిని సోమవారం చీమకుర్తిలో ఘనంగా నిర్వహించారు. సుబ్బారెడ్డి సతీమణి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, తనయుడు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సుబ్బారెడ్డి స్మారకం వద్ద పూలమాలలతో అలంకరించి నివాళులర్పించారు. కేకు కట్ చేశారు. బూచేపల్లి సుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా, గ్రానైట్ క్వారీ యజమానికి పేద ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు, బదిరుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. బూచేపల్లి సుబ్బారెడ్డి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరికి రూ.3 లక్షలు వితరణగా అందించి బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి పెద్ద మనసు చాటుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

తీర్మానాలు ఇవ్వకుంటే పనులు ఎలా జరుగుతాయి?

● సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఆగ్రహం



తీర్మానాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్న ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

కొత్తపట్నం: తీర్మానాలు ఇవ్వకుంటే కాంట్రాక్టుర్లు పనులు ఎలా చేస్తారని, జలజీవన్ మిషన్ ద్వారా రూ.49.50 లక్షలు రూపాయాలు ఇంటింట కుళాయిలకు మంజూరై మెటిరీయల్ కాలనీలో తోలితే కేవలం తీర్మానాలు ఇవ్వక పని ఆగిపోయిందని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి కొత్తపట్నం పంచాయతీ కార్యదర్శి సునీతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మనలను గెలిపించింది పనులు చేయటానికి కానీ పనులు ఆపటానికి కాదని మండిపడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ చాకిరేవుమిట్ట కాలనీకి రూ.15 లక్షలు, దేవునితోట కాలనీకి రూ.15 లక్షలు, డంకన దొర కాలనీకి రూ.19.50 లక్షలు మంజూరయ్యాయన్నారు. వీటితో పాటు వాటర్ ట్యాంక్‌లకు కూడా రూ.50 లక్షలు ఎస్టిమేషన్ వేసి పంపించామని చెప్పారు. టెండర్లు అయిపోయి మెటిరీయల్ కాలనీలకు తోలితే తీర్మానాలు కోసం ఏడాది నుంచి ఎదురు చూస్తున్నామన్నారు. పాలకులకు గిరిజనలు అంటే చిన్నచూపు ఉండటం అన్యాయమని చెప్పారు. మండలంలో 14 పంచాయతీల్లో విద్యుత్ ఆధునీకీకరణ పనులు చేస్తే కేవలం కొత్తపట్నం పంచాయతీలో పనులు చేయనీక పోవడం సిగ్గుచేటన్నారు. గ్రామసభ పెట్టి మెంబర్లు తీర్మానం చేసి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఎంపీపీ అంజిరెడ్డి ఆదేశించారు. ఆలస్యం చేస్తే పక్క మండలాల్లో కోటి రూపాయాలు వెనక్కి పోయాయని గుర్తు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ట్యాప్‌లు ఇవ్వాలనే ఉద్దేశంలో 14 వర్కులు జరుగుతున్నాయని, 19 వర్కులు టెండర్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇప్పటికే అల్లూరు పంచాయతీలో శ్రీహరిపురం, మడనూరులో తోటగుంట యానాది కాలనీ, గమళ్లపాలెం, రాజుపాలెంలో యాదవపాలెం, గాదెపాలెం, స్వర్ణాంధ్రపాలెం పూర్తి అయ్యాయన్నారు. కె.పల్లెపాలెంలో జలజీవన్ మిషన్ పనులు ఎందుకు జరగలేదని, ఎప్పుడు పనులు చేస్తారని సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనంద్‌రావు ప్రశ్నించారు. త్వరలో పనులు ప్రాంభిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చెప్పారు. ఎంపీడీవో పి.సుజాత మాట్లాడారు. జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, ఈవోఆర్డీ బాలచెన్నయ్య, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలి



ర్యాలీకి హాజరైన రైతులు, రైతు సంఘ నాయకులు

ఒంగోలు టౌన్: దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య పిలుపునిచ్చారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చర్చి సెంటర్ నుంచి పాత మార్కెట్, బాపూజీ మార్కెట్ మీదుగా అద్దంకి బస్టాండు వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అద్దంకి బస్టాండు సెంటరులో జరిగిన బహిరంగ సభలో వెంకయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానలను అవలంబిస్తోందని విమర్శించారు. స్వాతంత్రానంతరం దేశ ప్రజలు సంపాదించిన సంపదనంతా కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతుల నోట్లో మట్టి కొట్టి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల పరం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో లౌకిక భావనలను దెబ్బతీసి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు విమర్శించారు. పేదల అభివృద్ధి కోసం పాటుపడాల్సిన ప్రభుత్వం పేదల కడుపులు కొట్టడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో మోడీ సర్కార్‌ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. పమిడి వెంకటరావు, లలితకుమారి, దేవరపల్లి సుబ్బారెడ్డి, బాలకోటయ్య, జీవీ కొండారెడ్డి, కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ప్రజాకళాకారులు ప్రదర్శించిన ఆటమాట పాట ప్రేక్షకులను ఆలోచింపచేశాయి. బి.హనుమారెడ్డి, పీవీఆర్ చౌదరి, వీరారెడ్డి పాల్గొన్నారు.